ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
శుక్రవారం 2 జనవరి 2026 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మార్కాపురం

నూతనోత్సాహం

- నేతల శిబిరాల్లో నూతన వేడుకల సందడి
- మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు చెప్పిన అభిమానులు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లాలో ప్రజాప్రతినిధుల ఇళ్లు, పార్టీ కార్యాలయాలు, క్యాంపు ఆఫీసుల వద్ద నూతన సంవత్సర వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. వేదికలు పెట్టారు. అభిమానులు నియోజకవర్గాల నుంచి వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు, అనధికారులు, అభిమానులు పెద్దఎత్తున నేతలను కలిశారు. తూర్పు నాయుడుపాలెంలో మంత్రి డోలా వీరాంజనేయ స్వామి ఇంటి వద్ద ఆయన్ను పలువురు అధికారులు, పార్టీ అభిమానులు, నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ మాగుంట కార్యాలయంలో అభిమానులు నూతన వేడుకలను నిర్వహించారు. ఆయన్ను పలువురు అభిమానులు, నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌ను ఆయన నివాసంలోనూ, తర్వాత పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల కార్యక్రమంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య నెల్లూరు బస్టాండు ▶ 2లో



మంత్రి స్వామికి శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్యే ఉగ్ర

నూతన సంవత్సర కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

ఒంగోలులో భారీ కేక్‌ను కట్ చేస్తున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి

కుటుంబసభ్యులతో కలిసి కేక్‌ను కట్ చేస్తున్న బాపట్ల కలెక్టర్ వినోద్‌కుమార్

అందరికీ మంచి జరగాలి..: కలెక్టర్ ▶ 8లో

రేషన్ కార్డుదారులకు గోధుమపిండి

పంపిణీని ప్రారంభించిన జేసీ భావన

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని రేషన్ కార్డుదారులకు గోధుమ పిండిని కిలో రూ.20కే అందజేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ భావన తెలిపారు. నూతన సంవత్సర ప్రారంభం రోజున బాపట్ల పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీలో ఉన్న రేషన్ షాపులో కార్డుదారులకు జేసీ గోధుమపిండి ప్యాకెట్‌ల పంపిణీని ప్రారంభించారు. కార్డుదారులు కేవలం రూ.20కే ఈ నెల నుండి గోధుమపిండిని తీసుకోవచ్చని తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్‌తో పాటు జిల్లా పౌర సరఫరాల అధికారి షేక్ రోషన్ జమీర్‌బాషా, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ శ్రీ లక్ష్మి పాల్గొన్నారు.

గోధుమ పిండి ప్యాకెట్ అందజేస్తున్న జేసీ భావన

కేక్‌ను కట్ చేస్తున్న ప్రకాశం కలెక్టర్ రాజాబాబు దంపతులు

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో 'నూతన' సందడి ▶ 5లో

రోడ్డు ప్రమాదాల సంఖ్యను

జీరోకు తెచ్చేందుకు కృషి

బాపట్ల కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

జిల్లాలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరు క్యాంపు కార్యాలయంలో రహదారి భద్రత కి సంబంధించిన ప్రచార బ్యానర్లు, పోస్టర్స్‌ను ఆయన విడుదల చేశారు. రహదారి భద్రతా మాసోత్సవాలు ఈ నెల 1 వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అనుకోకుండా సంభవించే ఈ రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఇది చాలా బాధాకరమని, ఈ ప్రమాదాల సంఖ్యను జీరోకు తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరరూ కృషి చెయ్యాలని కోరారు. రహదారి భద్రత అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి టి. కె. పరంధామరెడ్డి, డీఎం అండ్ హెచ్ ఓ విజయమ్మ, డిఎస్ పి. క్రైమ్స్ పి. జగదీష్ నాయక్, ఆర్ అండ్ బి అధికారి ఎం. నళిని, పంచాయతీ రాజ్ ఇఇ ఎన్. రాజన్ బాబు, బాపట్ల డిపో మేనేజర్ ఎస్. గురవారెడ్డి, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రచార బ్యానర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

నూతనోత్సాహం

(మొదటిపేజీ తరువాయి)

వద్ద తన క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఆయన్ను కొండపి నియోజకవర్గ నేతలు, పలువురు పార్టీనేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌ను ఎమ్మెల్యేలు, అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి ఎమ్మెల్యే, పార్టీ ఒంగోలు పార్లమెంటు అధ్యక్షుడు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరిలో భారీగా కొత్త సంవత్సర వేడుకల కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో వేలాదిమంది వచ్చారు. పెద్ద బహిరంగసభ లాగా మారింది. వైసిపి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. పలువురు పార్టీ నేతలు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు నివాసంలోనూ నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. పలువురు అభిమానులు ఆయన్ను, ఆయన కుమారుడు సుధీర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక నేతలు ఎవరికివారే పోటాపోటీగా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఒకవైపు జిల్లాల పునర్విభజన వల్ల మార్కాపురం కొత్త జిల్లా ఏర్పాటైంది. కందుకూరు, అద్దంకి ప్రకాశంలో కలిశాయి. ఈ ఉత్సాహం కూడా నూతన వేడుకల్లో కనిపించింది.

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే విజయ్ కుమార్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

నూతన సంవత్సరం సందర్భంగా ఒంగోలులోని జిల్లా కలెక్టర్ పి రాజాబాబును ఆయన ఛాంబర్‌లో గురువారం ఎస్ఎన్ పాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంతనూతలపాడు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యే కలెక్టర్‌తో చర్చించారు.

మాజీ ఎమ్మెల్యే ఉడుములకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డికి గురువారం పలువురు నాయకులు, అధికారులు ఆయన స్వగృహంలో నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ, ఏడుకొండలు, మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంసిహెచ్ కోటేశ్వరరావు, వద్దిమడుగు మాజీ ఎంపీటీసీ దేవదాస్, కామసాని శేశిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కారుమూరి వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకట్రావు, సిహెచ్ కోటేశ్వరావు, బూదాల బాబు, కాశిరెడ్డి, పొనుగోటి కొండారెడ్డి, కళ్లం దిబ్బారెడ్డి, మీరావలి, కాశిరెడ్డి, వై తిరుపతిరెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

సిఐకి విద్యార్థుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి-పొదిలి

మార్కాపురం జిల్లా పొదిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ కుమార్ నూతన సంవత్సర వేడుకలను వినూత్నంగా నిర్వహించారు. ఆయన జువ్వలేరు సమీపంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థుల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థులతో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ నూతన సంవత్సరంలో విద్యార్థులు చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణలో డిప్యూటీ డైరెక్టర్ అబ్దుల్‌రవూఫ్

ఎపి ఫారెస్ట్ సర్వీసెస్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మార్కాపురం

ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ సర్వీసెస్ అసోసియేషన్ క్యాలెండర్-2026 ఆవిష్కరణ స్థానిక అటవీ శాఖ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ క్యాలెండర్‌ను మార్కాపురం అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మొహమ్మద్ అబ్దుల్ రవూఫ్ ఆవిష్కరించారు. అటవీ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

అరివేముల రోడ్డును తారు రోడ్డుగా మార్చాలి

ప్రజాశక్తి-సిఎస్ పురం రూరల్

167బి జాతీయ రహదారి నుంచి అరివేముల గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డును తారు రోడ్డుగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు. ఆరివేముల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఉండడంతో మండలంలోని అనేక గ్రామాలకు చెందిన ప్రజలు బ్యాంక్ పనిపై ఆ గ్రామానికి వెళుతుంటారు. అయితే ఆ గ్రామానికి వెళ్లే

అధ్వానంగా ఉన్న అరివేముల రోడ్డు

రోడ్డు మొత్తం గుంటల మయమై రాళ్లు తేలి అధ్వానంగా ఉండడంతో ఆ రోడ్డుపై ప్రయాణం తీవ్ర ఇబ్బందికరంగా ఉందని ప్రజలు తెలియజేస్తున్నారు. వర్షం కురిసిందంటే రోడ్డు మొత్తం బురద మయమై ఉంటుందని, దీంతో వాహనాలు జారిపడతాయేమోనని భయపడుతూ వెళ్లాల్సి వస్తోందని ద్విచక్ర వాహనదారులు తెలియజేస్తున్నారు. పాలకులు, అధికారులు స్పందించి ఈ రోడ్డును తారు రోడ్డుగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-పొదిలి

మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు రాజకీయ నాయకులు, అధికారులు వ్యాపారులు వారి వారి సిబ్బందికి అధికారులకు ఉన్నతాధికారులకు శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. పొదిలిలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ సయ్యద్ ఇమాంస, టిడిపి నాయకులు గునుపూడి భాస్కర్, ఆవులూరు యలమంద, సామంతపూడి నాగేశ్వరరావు, వరికుంట్ల అనిల్ (పండు), జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు, పలువురు మండల స్థాయి నాయకులు వారి వారి స్వగృహాలలో వివిధ పార్టీల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా వీరంతా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి: జెవివి

ప్రజాశక్తి-పొదిలి

పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో గురువారం జన విజ్ఞాన వేదిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రకాశం జిల్లా జెవివి ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి, కార్యదర్శి బి దేవ ప్రసాదు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా జెవివి ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ విద్యార్థులలో ఆలోచనాశక్తిని సృజనాత్మకతను పెంపొందించేందుకు మూఢనమ్మకాల నిర్మూలనకు, ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జెవివి కార్యదర్శి బి దేవప్రసాద్, పొదిలి తాలూకా విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షులు ఏ బాదుల్లా, గౌరవ అధ్యక్షులు వీరారెడ్డి, కార్యదర్శి షేక్ మదార్‌వలి, కోశాధికారి చిట్టెంశెట్టి సుబ్బారావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కె యలమందారెడ్డి, హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరిముల్లా బేగ్, విశ్రాంత ఉపాధ్యాయులు మూసా జానీ, వెంకట నారాయణ, సుబ్బారావు, పురుషోత్తం, విక్రమార్క, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

జెవివి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

'కందుల'ను కలిసిన నాయకులు

ప్రజాశక్తి-పొదిలి

మార్కాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి 2026 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. పొదిలి మండలం ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, చిన్న చెరువు నీటి సంఘం చైర్మన్ చాగంటి వెంకట్రావు, వాణిజ్య విభాగ అధ్యక్షుడు దంతులూరి వెంకట్రావు, బూత్ కమిటీ కన్వీనర్ కాటూరి హనుమంతరావు, గుత్తా శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

డిఆర్‌ఓగా విధుల్లో చేరిన 'ఓబులేసు'

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్‌ఓగా బిసిహెచ్ ఓబులేసు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తామని చెప్పారు. డిఆర్‌ఓగా విధుల్లో చేరిన ఓబులేసును సబ్ కలెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవీంద్రారెడ్డి, డిప్యూటీ తహశీల్దారు శ్రీనివాస్, ఆర్ఐ సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు తదితరులు అభినందనలు తెలిపారు.

డిఆర్‌ఓ ఓబులేసును అభినందిస్తున్న రెవెన్యూ అధికారులు

ఒంగోలులో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొనగా మార్కాపురం సబ్ కలెక్టర్ ఎం వెంకటశివరామిరెడ్డి, మార్కాపురం తహశీల్దారు కె చిరంజీవి తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA No : 132/2025
in
OS No : 1024/2021

తగిరిశ వెంకటరావు .... వాది/పిటిషనర్
వర్సెస్
బండి రాణి మరియు ఇతరులు
... ప్రతివాదులు/రెస్పాండెంట్స్

To
R1) బండి రాణి, W/o బండి చెంచు గరటయ్య వయస్సు 48సం, ఉపాధ్యాయురాలు,
R2) బండి త్రిషాన్ S/o బండి చెంచుగరటయ్య వయస్సు 20 సం.
R3) బండి సింధుతేజ D/o చెంచుగరటయ్య నివాసం వయస్సు 19 సం.

పై వారందరూ R/Oఇంకొల్లు గ్రామము బెల్లంకొండ సుబ్బారాయుడు ఇంటి పైన అంతస్తు, కోట్ల బజారు, ఇంకొల్లు గ్రామం మరియు మండలం బాపట్ల జిల్లా

పై నెంబర్ దావాలోలోని IAలో మీకు నోటీసులు జారీ కానందున కోర్టు వారు పేపర్ పబ్లికేషన్ కు ఉత్తర్వులు జారీ చేసినారు కనుక మీరు తేదీ 23-01-2026న ఉదయం గం:10.30 నిమిషాలకి పై కోర్టులో హాజరై మీ అభ్యంతరములు తెలియపరచుకొనవలెయను లేని యెడల మీ పరోక్షంలో తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
చుండూరి నాగేంద్రము
వాది/పిటిషనర్ తరపు న్యాయవాది
ఒంగోలు

బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ

ప్రజాశక్తి-పామూరు

అనూక్ కుమార్

పామూరు ఎస్ఐగా కట్ట అనూక్ కుమార్ బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. కొత్త సంవత్సరం ఒకటో తేదీన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే సహించబోనని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే సహించనన్నారు.

డాక్యుమెంట్లు పోయినవి

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం కాకుటూరి వారి పాలెం,యనమదల సాయి శైలేష్ తండ్రి (లేటు)వెంకయ్య, అనునేను తెలియజేయునది ఏమనగా

నా గ్రామము కాకుటూరివారి పాలెం నుండి తేది: 22-12-2025న సోమవారం నాడు ఒంగోలు రిజిష్టరు ఆఫీసుకి పనిమీద వచ్చినాను. రిజిష్టర్ ఆఫీసులో పనిచూసుకొని కొత్తపట్నం బస్టాండ్ మీదుగ తిరిగి వెళుచుండగా సర్కిల్లో పెట్రోల్ కొట్టించుటకు లాక్ తీయుచుండగా అక్కడ వున్న నా ఫైలు అన్నియు కనిపించలేదు. వెంటనే నేను చుట్టుపక్కలఅంత వెతికి, అందిరిని విచారించినాను కాని దొరకలేదు. అందులో నాతాలూకు చీమకుర్తి స.రి. వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన డాక్యుమెంటు నెం. 349/1995, 273/1997, 472/1998 రు దాఖాల మూడు ఓరిజనల్ దస్తావేజులు పోయినవి. సదరు ఒరిజినల్ డాక్యుమెంట్లు దొరికినవారు ఈ క్రింది చిరునామాకు గాని లేదా ఫోన్ నెంబర్ కుగాని తెలియపరచవలసిందిగా కోరుచున్నాను

ఇట్లు
యనమదల సాయి శైలేష్
తండ్రి (లేటు) వెంకయ్య,
కాకుటూరివారి పాలెం,
టంగుటూరు మండలం
ప్రకాశం జిల్లా
సెల్ నెం. 8106504280

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P. No.26/2022
IN
O.S.No.2002/2011

(on the file of Hon'ble VIII Addl. Senior Civil Judge's Court, Rangareddy District, Telangana)

గున్నేరి దామోదర రెడ్డి
గున్నేరి విమల ....డి.హెచ్.ఆర్స్
Vs
వరెం విజయ శ్రీనివాస్ ....జె.డి.ఆర్

ప్రకటన

To:
J.D.R) వరెం విజయ శ్రీనివాస్
తండ్రి హనుమంతరావు
సాయి బాలాజీ టిఫిన్స్ అండ్ మీల్స్,
ప్లాట్ నెం-1, 10-313/D/M, బాపూజీనగర్,
OPP: ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్
పెట్రోల్ బంక్, పాత బోవెన్ పల్లి, సింకిద్రాబాద్,
ప్రస్తుతం నివాసం: వెలమవారిపాలెం గ్రామం,
బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా

పై నంబరు అమలు పిటీషన్‌లో మీకు సి.పి.సి. ఆర్డరు 21 రూల్ 66 ప్రకారము మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికి మీరు దురుద్దేశ్యపూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందు వలన మీకు పైఅమలు పిటిషన్‌లో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీహాజరు నిమిత్తం ఈ పిటీషన్‌ను తేది.08-01-2026 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం.10-30ని.లకు పైకోర్టువారి ఏదుట స్వయముగా గాని వకీలు ద్వారాగాని హాజరై పైపిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేని ఏడల పై పిటిషన్‌ను మీ పరోక్షమందు తీర్మానించదరని తెలియజేయడమయినది.

వాయిదా తేది : 08-01-2026

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి,
బి.యస్.సి., బి.యల్,
డి.హెచ్.ఆర్.తరుపు న్యాయవాది

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి నివాసంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు పాల్గొని మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యను కూడా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తూర్పు నాయుడుపాలెంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు నివాసంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు దామచర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి స్వామిని సన్మానిస్తున్న శింగరాయ కొండ మండల నాయకులు

వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కొండపిలోని 6 మండలాలకు చెందిన వైసిపి నాయకులు పాల్గొని సురేష్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య ఉలవపాడు లోని తన నివాసంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. వైసిపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి నివాసంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు వారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా శింగరాయకొండ న్యాయమూర్తి డాక్టర్ వి.లీలా శ్యాంసుందరిని బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. న్యాయమూర్తి బార్ అసోసియేషన్ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. న్యాయవాదులు వత్తి నైతికతను పాటిస్తూ ప్రజలకు న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శింగరాయకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సన్నెబోయిన శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు కొల్లూరు వెంకటనరసింహారావు, బక్కమంతుల వెంకటేశ్వర్లు, సంజీవరెడ్డి, న్యాయవాదులు రాఘవేంద్ర శ్రీనివాసులు, వంశీ, రియాజ్, కోదండపాణి, పంతగాని వెంకటేశ్వర్లు, శ్రీలక్ష్మి, వాసంతి, సుభాషిణి పాల్గొన్నారు.

మద్దిపాడు : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి స్వామి, సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్ కుమార్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ , ఎస్‌పి పి.హర్షవర్ధన్ రాజు, కమ్మ సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకకృష్ణ, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్యకు టిడిపి సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాల అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కావూరి విజయ్ రాజు ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే విజయకుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడ ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాసరావు, ఘటినేని అయ్యన్న, ముప్పా రవి, కావూరి విజయ్ రాజు, నవులూరి శివకృష్ణ, వడ్డంపూడి శ్రీనివాసరావు, మోరబోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు : టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలోని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపి నియోజక వర్గ పరిధిలోని అధికారులు, నాయకులు మంత్రి స్వామిని గజమాలలతో సత్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర మాజీ అధ్యక్షుడు రామా గోపి, కొణిజేడు టిడిపి మాజీ అధ్యక్షుడు కళ్యాణకుమార్, మాజీ అధ్యక్షుడు వేమూరి శివన్నారాయణ. రామా శ్రీనివాసరావు, వల్లూరమ్మ దేవస్థానం చైర్మన్ బొజ్జా శ్రీనివాసులు, టిడిపి నాయకులు ఈదర ప్రభాకరరావు, జరుగుమల్లి మండల టిడిపి అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు, ఏలూరి రాంబాబు, ఎనిమిరెడ్డి రమేష్‌రెడ్డి, వట్టిగుంట శివాజీ, నలదల రామారావు, చదలవాడ బ్రహ్మేంద్రం, ఎనిమిరెడ్డి రమేష్‌రెడ్డి, కొండూరి శివ కోటిరెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యన్నారాయణ కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు గజమాలతో సత్యను సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మక్కెన వెంకటరావు, పి. మాధవరావు, మెలకలపల్లి రామకృష్ణ, ఎపి పిషరీస్ పాలిటెక్నిక్ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడ, నిధి పిషరీస్ పాలిటెక్నిక్ కళాశాల కరస్పాండెట్ వాయల విజయరత్నం తదితరులు పాల్గొన్నారు.

వల్లూరమ్మ ఆలయంలో ప్రత్యేకపూజలు

నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్రమారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టిడిపి సీనియర్ నాయకుడు దామచర్ల పూర్ణచంద్రరావు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు వల్లూరమ్మ దేవస్థానంలో పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ చైర్మన్ బొజ్జా శ్రీనివాసరావు, దేవాలయ ఇఒ రమేష్ తదితరులు వారికి స్వాగతం పలికారు. అనంతరం ఆలయ చైర్మన్ బొజ్జా శ్రీనివాసరావు దామచర్ల సత్య, ఎమ్మెల్యే జనార్ధనరావు దంపతుల కు శాలువా కప్పి ప్రసాదం అందజేశారు.

జరుగుమల్లి : మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు పిన్నిక శ్రీనివాసరావు పాల్గొని మాజీ మంత్రి సురేష్‌ను సన్మానించి నూతన సంవత్సర శభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చుండూరి శ్రీనివాసరావు, చేనేత విభాగం అధ్యక్షుడు చుండి సురేష్, బూత్ కమిటీ అధ్యక్షుడు కొమ్మాలపాటి మదనమనోహరరావు, శ్రీహరి, వినోద్, గొడుగు మస్తాన్ సాహెబ్, అనీల్ పాల్గొన్నారు.

చీమకుర్తి : మండల పరిధిలోని పలు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని బూచేపల్లికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మద్దిపాడు ఎంఎసి చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాదు, చీమకుర్తి సొసైటీ చైర్మన్ పూనాటి వెంకట్రావు, మద్దిపాడు ఎఎంసి మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి నివాసాలలో, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పలువురు అధికారులు ,రాజకీయ నాయకులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో అధికారులకు, ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంఆర్‌సి ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఎ లు డివిఎల్ నరసింహారావు, కె. శివాజీ యుటిఎఫ్ 2026 డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, అధ్యక్ష కార్యదర్శులు రోజారావు, చలువాది శ్రీనివాసరావు, కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు, బి. బ్రహ్మయ్య, పుత్తూరు రమేష్, పి.రమేష్, జి. వెంకటేశ్వర్లు, సోమా శ్రీను, నాగార్జున, ముప్పూరు వెంకటేశ్వర్లు, అక్బర్ పాల్గొన్నారు.

కందుకూరు : కందుకూరులోని వైసిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, వైసిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. నియోజక వర్గ పరిధిలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కందుకూరుకు తరలివచ్చి బుర్రా మధుసూదన్ యాదవ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో బుర్రాను సత్కరించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు, కార్యకర్తల మధ్య బుర్రా భారీ కేక్‌ను కట్‌చేశారు. కందుకూరు నియోజకవర్గ ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

టిడిపి కార్యాలయంలో

కందుకూరు తెలుగుదేశం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపేందుకు నాయకులు, కార్యకర్తల బారులు తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే 40 కిలోల భారీ కేక్‌ను టిడిపి నాయకులు, కార్యకర్తల మధ్య కట్ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపి పెన్నులు,పుస్తకాలు అందజేశారు.

లింగసముద్రం : మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకులు కట్ చేసి ఒకరి ఒకరూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.టిడిపి నాయకులు, కార్యకర్తలు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వైసిపి నాయకులు కార్యకర్తలు వైసిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను కలిసి శుభాకాంక్షలు చెప్పారు. పెద్ద పవనిలో టిడిపి సీనియర్ నాయకుడు గొర్రెపాటి సాంబయ్య కేక్ కట్ చేశారు.

ఉలవపాడు : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మండల కేంద్రమైన ఉలవపాడులోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం బాబాకి పాలాభిషేకం ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరు : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మండల పరిషత్, రెవెన్యూ, గూడ్లూరు సర్కిల్ కార్యాలయం అధికారులను నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పాలకుర్తి శంకర్, పువ్వాడి వేణుగోపాల్, మేకపోతుల రాఘవయ్య, చెన్నారెడ్డి మహేష్, సిపిఎం నాయకుడు మద్దిశెట్టి జాలయ్య పాల్గొన్నారు.

మంత్రి స్వామిని సన్మానిస్తున్న టంగుటూరు మండల నాయకులు

శింగరాయకొండలో కేక్ కట్ చేస్తున్న జడ్జి లీలా శ్యాంసుందరి

టంగుటూరులో దామచర్ల సత్యను సన్మానిస్తున్న నాయకులు

కందుకూరులో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

ఎమ్మెల్యే బిఎన్‌ను సన్మానిస్తున్న మద్దిపాడు మండల నాయకులు

శింగరాయకొండలో మాజీ మంత్రి సురేష్‌కు సన్మానం

మాజీ మంత్రి సురేష్‌ను సన్మానిస్తున్న జరుగుమల్లి నాయకులు

చీమకుర్తిలో బూచేపల్లిని సన్మానిస్తున్న నాయకులు

శింగరాయకొండలో డాక్టర్ వెంకయ్యకు సన్మానం

కందుకూరులో కేక్‌కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బుర్రా

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

హాస్టల్ విద్యార్థినులతో కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

విద్యార్థినిలకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్ దంపతులు

ప్రజాశక్తి - చీరాల

బాలికలు డిగ్రీ వరకు చదివి, ఉద్యోగం సాధించి ఆర్థికంగా స్వావలంబన సాధించిన తర్వాతనే వివాహం చేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ సూచించారు. మండలంలోని బుర్లవారి పాలెం సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తన సతీమణి భూమిక చంద్రలాలి, డిఇఒ శ్రీనివాస్‌రావుతో కలిసి పాల్గొన్నారు. బాలికలకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటాలని అన్నారు. నూతన సంవత్సరంలో మీ లక్ష్యాలు ఏమిటి, ఏ క్రీడలపై ఆసక్తి ఉందని బాలికలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల భారత మహిళా క్రీడాకారులు ప్రపంచ స్థాయిలో సాధిస్తున్న విజయాలను ఉదాహరణగా వివరించారు. క్రికెట్, చెస్, స్కిప్పింగ్ వంటి ఆటల్లో రాణించాలని ప్రోత్సహించారు. బాలికలు సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. పలువురు బాలికలు తమ లక్ష్యాలను ఆయనకు వివరించారు. కలెక్టర్ సతీమణి భూమిక చంద్రలాలి మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించడం ఆనందంగా ఉందని అన్నారు. బాలికలు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రులు, పాఠశాల, జిల్లా, రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ఉపాధ్యాయులు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపిపి లక్ష్మీప్రసన్న

'ప్రజాశక్తి' క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - మేదరమెట్ల

సమాజం పట్ల బాధ్యత, ఉన్నత విలువలతో క్రమశిక్షణ గల సిబ్బంది ద్వారా 'ప్రజాశక్తి' తన ప్రత్యేకత, విలువలను కాపాడుకుంటూ ప్రజల పక్షాన నిలుస్తుందని ఎంపీపీ సాదినేని లక్ష్మీ ప్రసన్న కుమారి అన్నారు. రావినూతలలోని సాయిబాబా మందిరం దగ్గర ప్రజాశక్తి కొరిశపాడు మండల క్యాలెండర్ ఆమె గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాధినేని మస్తానరావు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అనగాని శివప్రసాద్

నగరం : ప్రజాశక్తి క్యాలెండర్‌ను మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ స్థానిక టిడిపి కార్యాలయం గురువారం ఆవిష్కరించారు. క్యాలెండర్‌ను రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కాసాని శ్రీనివాసరావుతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిపోర్టర్ సిహెచ్ ఎంఆర్ కుమార్ బాబు, చింతల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మహిళలకు రుణాలు అందజేస్తున్న ఏలూరి సాంబశివరావు

మహిళలకు రుణాలు పంపిణీ

ప్రజాశక్తి - మార్టూరు

అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. తన క్యాంప్ కార్యాలయం లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అధికారులతో కార్యాలయం కిక్కిరిసిపోయింది. పెద్ద సంఖ్య లో ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పేద మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా రూ.50 కోట్ల మేర పొదుపు సంఘాల మహిళలకు రుణాలు అందజేశారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. వినికిడి సమస్యతో బాధపడుతున్న 160 మంది లబ్ధిదారులకు వినికిడి యంత్రాలు అందించారు. టిడిపి అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన ఉత్తమ కార్యకర్తలను ప్రశంసా పత్రాలతో సన్మానించారు. పర్చూరు ప్రాంతం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, రైతులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం వేడుకలు సందర్భంగా తనను కలిసేందుకు వచ్చే ప్రజలు, అధికారులు, నాయకులు కార్యకర్తలు పుష్పగుచ్చాలు, కేకులు, శాలువాలు తీసుకురావద్దని పిలుపునిచ్చారు. దీనికి స్పందించిన ప్రజలు అధికారులు నాయకులు కేకులు, పూలమాలలకు స్వస్తి పలికారు.

నేడు మంత్రి గొట్టిపాటి రాక

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని తూర్పు తక్కెలపాడులో శుక్రవారం జరిగే కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొనను న్నట్లు చిలకలూరిపేటలోని ఆయన క్యాంపు కార్యాలయం ప్రతినిధులు తెలిపారు. కమ్యూనిటీ భవన్ ప్రారంభోత్సవం లో పాల్గొంటారని తెలిపారు. ముప్పవరం క్యాంపు కార్యాల యంకు చేరుకుని 147 మందికి సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తారని తెలిపారు. అనంతరం ప్రజలు, నాయకు లు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

నోటు పుస్తకాలతో శుభాకాంక్షలు

నోటు పుస్తకాలు అందిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - బాపట్ల

నూతన సంవత్సరం ప్రజలకు సంతోషం, ఆనందం, ఆరోగ్యం సమృద్ధితో నిండి ఉండాలని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజలు ప్రజాప్రతినిధులు నరేంద్ర వర్మను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జనసేన, టిడిపి నాయకులతోపాటు పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పిలుపుమేరకు పూలదండలు, పుష్పగుచ్చాలకు బదులు పలువురు అధికారులు, నాయకులు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నోటు పుస్తకాలు, పెన్నులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, రాష్ట్ర నాటక పరిషత్ డైరెక్టర్ మందపాటి ఆంజనేయ, ఎఎంసి చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల, కర్లపాలెం టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

పోలురాధా ఎడ్ల పోటీలు ప్రారంభం

ఎడ్ల పందాలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని బోయినవారిపాలెంలో నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించిన పోలురాదా ఎడ్ల పోటీలను శాసన సభ్యులు ఎంఎం కొండయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ సంస్కృతి పరిరక్షణతో పాటు పశుపోషకులను ప్రోత్సహించే ఇలాంటి సాంప్రదాయ క్రీడలు కొనసాగించడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఏటా ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ యువతకు ఉత్సాహం నింపడంతో పాటు పశుసంపద ప్రాధాన్యతను చాటే ఈ ఎడ్ల పోటీలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని సృష్టించాయని అన్నారు.

ఈవీఎంల విధానానికి స్వస్తి చెప్పాలి

నూతన సంవత్సర వేడుకల్లో గంగయ్య, ఎస్‌పి నాయకులు

ప్రజాశక్తి - బాపట్ల

అఖిలపక్షాలన్ని ఏకమై బిజెపి ఎన్నికల్లో అనుసరిస్తున్న ఈవీఎం పద్ధతిని రద్దుచేసి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య కోరారు. సమాజవాది పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మూలాయం సింగ్ యాదవ్ జయంతి, 2026 నూతన సంవత్సర వేడుకలు సమాజ్‌వాదీ పార్టీ జిల్లా అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరిగినప్పుడే ప్రజలు తమ ఓటు హక్కును సరైన పద్ధతిలో వినియోగించుకోగలరని అన్నారు. ఈవీఎంల శైలిలో ఎన్నికలు జరిగితే దొంగ ఓట్లకు అవకాశం కల్పించిన వాళ్ళం అవుతామని అన్నారు. ఎన్నికల్లో ఈవీఎం విధానానికి బిజెపి స్వస్తి చెప్పాలని డిమాండ్ చేశారు. ఇవిఎంలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన ఎన్నికల సంఘం ఆ పని చేయడం లేదని అన్నారు. ఇవన్నీ ప్రజాస్వామ్య మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయని ఆరోపించారు. ఇవిఎంలపై వస్తున్న అనుమానాలకు ఎన్నికల సంఘం సమాధానాలు చెప్పాల్సి ఉందని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు మేధా శ్రీనివాసరావు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో విలియం బూత్ కళాశాల ప్రిన్సిపాల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్, సిపిఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ, గొర్ల ఏడుకొండలు, ఛాయల శ్రీనివాసరావు, కాండ్రు శరత్ కుమార్, కోమ్మన బోయిన ఫణీంద్ర, దర్శి భాస్కరరావు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలుపుతున్న గుమ్మడి ఏసు రత్నం

ఎమ్మెల్యే కొండయ్యకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - చీరాల

శాసన సభ్యులు ఎంఎం కొండయ్యకు పలువురు నాయకులు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ప్రజా వేదిక సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని ప్రశంసించారు.

కేక్ కట్ చేస్తున్న నామన శివన్నారాయణ

జనసేన కార్యాలయంలో వేడుకలు

ప్రజాశక్తి - బాపట్ల

నూతన సంవత్సర వేడుకలు జనసేన జిల్లా కార్యాలయంలో జనసేన ఇన్‌ఛార్జి నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఐలవరం గ్రామస్తులు

ఆనందబాబుకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శాసన సభ్యులు నక్కా ఆనందబాబును గుంటూరులోని ఆయన నివాసం గృహం వద్ద పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివెళ్లి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఐలవరం నుండి నాయకులు మాచర్ల నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసుకుని ఆనంద్ బాబు వద్దకు మహిళలు, కార్యకర్తలు తరలివెళ్లారు. భట్టిప్రోలు, వేమూరు, అమృతలూరు, కొల్లూరు, చుండూరు మండలాల నుండి నాయకులు కార్యకర్తలు ఆనందబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

మాగుంటకు శుభాకాంక్షల వెల్లువ

- సందడిగా మారిన ఎంపీ కార్యాలయం
- శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కొత్త సంవత్సరం సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి కార్యాలయ వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డికి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కూటమి ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఇన్ని ఏళ్ళు తనను ఆదరించిన జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసి రానున్న ఎన్నికలలో తన కుమారుడు మాగుంట రాఘవ రెడ్డిని ఆదరించాలని కోరారు. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ షేక్‌రియాజ్, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాచగర్ల వెంకట్రావు, పలువురు కూటమి నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఒంగోలు ఎంపి మాగుంటకు ఉప రవాణా కమిషనర్ ఆర్.సుశీల, ఎక్సైజ్, ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ నాగరాజు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్ ఆయేషాబేగం, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజాశక్తి బాపట్ల గవర్నమెంట్, కర్లపాలెం క్యాలెండరును జిల్లా ఎస్‌పి బి ఉమామహేశ్వర్ గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్య క్రమంలో ఎస్‌బి సిఐ నారాయణ, ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్పీ

టిడిపి కార్యాలయంలో నూతన వేడుకలు

ప్రజాశక్తి-దర్శి

తమ అభిమానుల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలను తెలుగు దేశం పార్టీ దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత సాగర్, మాజీ ఎమ్మెల్యే పాపారావు గురువారం జరుపుకున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ స్థాయిలోని టిడిపి శ్రేణులు, నాయకులందరూ వచ్చి టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత సాగర్‌కు పెన్నులు, పుస్తకాలు, నోటు పుస్తకాల, మొక్కలు, బొకేలు అందజేసి.. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావుతో పాటు ఏఎంసీ ఛైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, మున్సిపల్ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యతోపాటు ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరెడ్డి, శ్రీను, నేమిలయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న గొట్టిపాటి లక్ష్మి

ఈ ఏడాది మంచి జరగాలి: బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

ఈ ఏడాది అందరికీ మంచి జరగాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, స్థానిక ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొని.. బూచేపల్లికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, తూము సుబ్బారెడ్డి, చింత శ్రీనివాసరెడ్డి, కాకర్ల కష్ణారెడ్డి, అయినాబత్తిన వెంకటసుబ్బయ్య, ఎంపీపీలు సుంకర సునీత, బ్రహ్మానందరెడ్డి, ఉష, మురళి, జడ్‌పిటిసిలు రుసుం నాగిరెడ్డి, తాతపూడి రత్నంరాజు, రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి సంయుక్త కార్యదర్శి మాజీ ఎంపీపీ పోశం మధుసూదనరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు కేసరి రాంభూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న నాయకులు

వైసిపి జిల్లా కార్యాలయంలో..

ఒంగోలు సిటీ : రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజాసమస్యలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని వైసిపి నేతలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఒంగోలు వైసిపి జిల్లా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు నియోజక వర్గం సమన్వయకర్త చుండూరు రవిబాబు నేతృత్వం వహించారు. వైసిపి శ్రేణులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు వై వెంకటేశ్వరరావు, కెవి.రమణారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాలడుగు రాజీవ్, పార్లమెంట్ సెక్రటరీ బొట్లగుంట రామారావు, నగర అధ్యక్షులు కఠారి శంకర్, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎం శ్రీనివాస కార్పొరేటర్ ఇబ్రహీం, తాతా నరసింహగౌడ్ పాల్గొన్నారు.

హత్యాచార నిందితుడిని శిక్షించాలి

దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్

ప్రజాశక్తి , ఒంగోలు కలెక్టరేట్

16 ఏళ్ల బాలికను నమ్మించి హత్యాచారం చేసిన నిందితుడు రాగుల శ్రీనును కఠినంగా శిక్షించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సఖి కేంద్రంలో బాధితురాలిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు, ఈ సందర్భంగా నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ గత డిసెంబర్ నెల 26న పనికి వెళ్ళిన బాలికకు మాయ మాటలు చెప్పి బైక్ ఎక్కించుకొని రాగుల శ్రీను నాగార్జున సాగర్‌కు తీసుకెళ్ళాడన్నారు. సుమారు ఐదు రోజులు లాడ్జిలో నిర్బంధించి మైనర్ బాలికపై రాగుల శ్రీను హత్యాచారం చేశాడన్నారు. బాలిక తల్లి టంగుటూరు రమణమ్మ బిసి రజక కులానికి చెందిన స్త్రీ అని, ఆ గ్రామంలో వీరిది ఒక్కరిదే ఆ కులమని తెలిఆబీపరు. బాలిక తల్లి కురిచేడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మొదట మిస్సింగ్ కేసుగా నమోదు చేశారన్నారు. నిందితుని సెల్‌ఫోన్ ఆధారంగా కురిచేడు ఎస్‌ఐ శివ ఆధ్వర్యంలో పోలీసులు నాగార్జున సాగర్‌కు బాలికను నిందితుని తీసుకొచ్చారన్నారు. తరువాత నిందితులని తరపు బంధువులు కేసు రాజీకి ప్రయత్నాలు చేశారన్నారు. ఈ విషయం తనకు తెలిసి సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడానన్నారు. వెంటనే బాలికను దర్శి హాస్పిటల్‌కు తీసుకొచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు వైద్య పరీక్షలు జరపకుండా కాలయాపన చేశారన్నారు. దీంతో మాల మహానాడు నాయకులు డిప్యూటీ సూపరింటెండెంట్ నామినేని కిరణ్ దృష్టికి తీసుకెళ్ళటంతో ఆయన ఆదేశాల మేరకు మహిళా వైద్యురాలు బాలికను సఖి సెంటర్‌కు తీసుకెళ్ళి వైద్య పరీక్షలు చేశారన్నారు. ఇంతలో కురిచేడు ఎస్సై శివ, ఏఎస్సై మోహనరావు పోలీసులు ఒంగోలు .జిజిహెచ్‌కు చేరుకున్నారన్నారు, ఈ విషయమై దర్శి డిఎస్‌పితో మాట్లాడేందుకు ప్రయత్నించగా ఆయన నుంచి సమాధానం రాలేదన్నారు. రజక బాలికను కిడ్నాప్ చేసి 4 రోజుల పాటు లాడ్జిలో నిర్బంధించి హత్యాచారం చేసిన నిందితుని కఠినంగా శిక్షించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి డిమాండ్ చేశారు.

డీజీపీ లడ్డాకు ఎస్పీ శుభాకాంక్షలు

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

నూతన సంవత్సరం 2026 ను పురస్కరించుకుని ఏపీ ఇంటెలిజెన్స్ అదనపు డీజీపీ మహేష్ చంద్ర లడ్డాని విజయవాడ ఇంటెలిజెన్స్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ గురువారం మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠీ ని కలసిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

డీజీపీ లడ్డాకు శుభాకాంక్షలు చెబుతున్న ఎస్పీ

అనాథాశ్రమ పాఠశాల

విద్యార్థులకు కలెక్టర్ చేయూత

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

నూతన సంవత్సరం సందర్భంగా గురువారం రాత్రి బాపట్ల పట్టణంలో ఉన్న శారా పెయిత్ ఫౌండేషన్ అనాథాశ్రమ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్, బెడ్ షీట్స్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ , తన సతీమణి భూమిక చంద్రలాలితో కలిసి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

బెడ్ షీట్స్ అందజేస్తున్న కలెక్టర్

ఈ-ఆటోలను ప్రారంభిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

మొదటి విడతగా 8 ఈ-ఆటోలు

ప్రారంభించిన కలెక్టర్ వి.వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లాకు మొదట విడతగా 8 ఈ-ఆటోలను కేటాయించారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లో ఈ-ఆటోలను కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిఆర్ఓ చినఓబులేషు, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషాబేగం, డిటిసి సుశీల, ఎంవిఐలు

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో 'నూతన' సందడి

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కలెక్టర్ పి.రాజాబాబుకు పలు వురు ప్రజాప్రతి నిధులు అధికారులు శుభాకాంక్షలు తెలియ జేశారు. బొకేలు, డ్రైఫ్రూట్స్ తేవద్దని సంక్షేమ హాస్టల్స్‌లో ఉన్న విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు ఇతర సామాగ్రి ఇవ్వాలని కలెక్టర్ ఇచ్చిన పిలుపు మేరకు ప్రజాప్రతి నిధులు, అధికారులు ఇవ్వటం గమనార్హం. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కొత్త సంవత్సర వేడుకలలో కలెక్టర్ దంపతులను ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు, బిఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్ శుభాకాంక్షలు తెలిపారు. కందుకూరు సబ్ కలెక్టర్ హిమశ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, ఒంగోలు, అద్దంకి ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు, ఎపిసిపిడిసిఎల్ ఎస్ఈ కె.వెంక టేశ్వరరావు, డిఎం, హెచ్ఓ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, డ్వామా పీడీ జి.జోసఫ్ కుమార్, జడ్పీ సీఈఓ బి.చిరంజీవి, ఎక్సైజ్ ఈఎస్ ఆయేషాబేగం, డిటిసి ఆర్.సుశీల, ఎన్టీఆర్ వైద్యసేవ కోఆర్డినేటర్ డాక్టర్ పి.హేమంత్ కుమార్, డిఎస్ఓ పద్మశ్రీ, ఎపిఎంఐపి పీడీ సిహెచ్ శ్రీనివాసులు, డిఆర్‌డిఏ పీడీ నారాయణ, కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, నేతలు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలుపుతున్న కమిషనర్ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ మధుసూదనరావు

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

భీమా కోరేగావ్ విజయ్ దివస్

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతరం కొత్త కాలనీ నందు గురువారం భీమా కోరేగావ్ విజయదేవస్ గురువారం నిర్వహింరు. తొలుత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలతో నివాళుర్పించారు. పాఠశాల విద్యార్థులు శ్రావ్య, కావ్య, అనన్య, అర్షిత, సాత్విక వందేమాతరం గీతం ఆలపించారు. కార్యక్రమంఆనికి ఎస్ఆర్‌సిపి సొసైటీ కన్వీనర్ డి రాము మాట్లాడుతూ 207 ఏళ్ల క్రితం భీమా కోరేగావ్ యుద్ధంలో మహర్లు సాధించిన విజయానికి గుత్తుగా ప్రతి ఏటా విజయ్ దివస్ జనవరి 1న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంఆర్ సమితి మహిళా నాయకురాలు విజయమ్మ అంబేద్కర్ త్యాగాల గురించి వివరించారు. ఆర్‌పిఐ నాయకులు సాతులూరి ఉదయ్ భాస్కర్ ఓటు విలువ గురించి వివరించారు. విద్యార్థులకు స్వీట్స్ పంచారు. కార్యక్రమంలో కొత్త కాలనీ వాసులు ప్రేమమ్మ, జూపల్లి విజయ్ కుమార్, సౌజన్య, పరిశుధం, దేవమ్మ పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో నేత్రదానం

ప్రజాశక్తి - ఇంకొల్లు

గాదే అనంత లక్ష్మి (52)

మండలంలోని తాటిపర్తివారి పాలెంకు చెందిన గాదే అనంత లక్ష్మి (52) మృతి చెందారు. ఆమె కుటుంబ సభ్యులు ఆమె నేత్రలు దానం చేశారు. ఆమె భర్త గాదే అంజిరెడ్డి, కుమారుడు రాజశేఖరరెడ్డి, కోడలు రాజ్యలక్ష్మి, కుమార్తె లావణ్య, అల్లుడు పిచ్చిరెడ్డి తోపాటు కుటుంబ సభ్యులందరూ నేత్రాలు దానం చేసేందుకు అంగీకరించారు. పెదకాకాని శంకర్ నేత్రాలయ వైద్యులు ఆమె కార్నియా సేకరించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రెటరీ రాఘవరెడ్డి, అధ్యక్షులు బలగం కోటేశ్వరావు, కోశాధికారి గోరంట్ల నాగేశ్వరావు, మేకల రవీంద్రనాద్‌ఖరెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మద్దిపాడు

అన్నంనేని హనుమంతరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని ఘడియపూడికి చెందిన సహకార సంఘం మాజీ అధ్యక్షులు అన్నంనేని హనుమంతరావు మాజీ సర్పంచ్‌గా, సహకార సంఘం అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేశారు. హనుమంతరావు పేరుతో ఆయన కుమారులు అన్నంనేని రత్నాకర్, అన్నంనేని కోటేశ్వరరావు ట్రస్ట్ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ చదువుతున్న ఆరుగురు పేద విద్యార్థులకు రూ.80వేలు అందజేశారు. బాగా చదువుకోవాలని ప్రోత్సహించారు. బాగా చదువుకునే విద్యార్థులకు తమ వంతు ప్రోత్సాహం ఇస్తామని చెప్పారు. గ్రామంలో ఆర్ఒ ప్లాంట్ ఏర్పాటు చేసి ఉచితంగా తాగునీరు అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వీరిని గ్రామస్తులు అభినందించారు.

అభివృద్ధి వైపు పరుగులు

టిడిపి బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు సలగల రాజశేఖరబాబు

ప్రజాశక్తి - బాపట్ల

సమావేశంలో మాట్లాడుతున్న సలగల రాజశేఖరబాబు

అభివృద్ధి, సంక్షేమం సమంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పరుగులు పెట్టిస్తున్నారని టిడిపి బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు సలగల రాజశేఖర బాబు అన్నారు. టిడిపి బాపట్ల పార్లమెంటు కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మునిపెన్నడూ లేని విధంగా మహిళలు, నిరుపేదల సంక్షేమం, అభివృద్ధితోపాటు విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. ప్రజల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పూర్తిస్థాయిలో అమలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. పాలనలో నూతన ఒరవడి సృష్టిస్తున్నారని అన్నారు. రూ468 కోట్లతో బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి రోడ్లు, సూర్యలంక పర్యాటక రంగం అభివృద్ధి వంటి పనులకు శ్రీకారం చుట్టారని అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో ప్రజలు, నాయకులు సలగల రాజశేఖర్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ రాష్ట్రానికి వెనక్కు తీసుకెళ్లిందని ఆరోపించారు. సమావేశంలో బాపట్ల పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కల రాఘవయ్య, ఉపాధ్యక్షులు అల్లం గోపికృష్ణ, మద్దాల ముసలయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫరీద్ మస్తాన్, జిట్టా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'ఇంక్విలాబ్ జిందాబాద్' రూపకర్త మోహాని చిరస్మరణీయులు

ప్రజాశక్తి - బాపట్ల

మాట్లాడుతున్న సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ

భారత స్వాతంత్ర్య సమరంలో ఇంక్విలాబ్ జిందాబాద్, విప్లవం వర్ధిల్లాలనే నినాద రూపకర్త మౌలానా హసరత్ మోహాని చిరస్మరణీయులని సాహితీ భారతీయ అధ్యక్షుడు రావూరి నరసింహ వర్మ అన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో సమరయోధుల్లో ఎంతో ఉత్సాహాన్ని ప్రేరేపించిన మోహాని 150వ జయంతి గురువారం నిర్వహించారు. మౌలానా హస్రత్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. హస్రత్ మోహాని తొలిసారిగా సంపూర్ణ స్వాతంత్ర్యం అనే ప్రతిపాదన ప్రకటించి స్వాతంత్ర్య సమర లక్ష్యాన్ని నిర్దేశించారని అన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ హస్రత్ మోహాని పూర్తి పేరు సయ్యద్ ఫజలుల్ హసన్ అని హస్రత్ మోహాని కలం పేరని తెలిపారు. అత్యంత ప్రజాదరణ పొందిన 'చుప్కే చుప్కే రాత్ దిన్ ఆంసూ బహానా యాద్ హై' అనే గజల్ రచించిన కవి హస్రత్ మోహాని అని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో అనేక మందిని ఉత్తేజపరిచిన నినాదనమని అన్నారు. భగత్‌సింగ్ వంటి స్వాతంత్ర్య ఉద్యమ వీరులను ఇలాంటి నినాదాలను ప్రభావితం చేశాయని అన్నారు. వీరి స్ఫూర్తిని ఈ తరానికి తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో సాహితీ భారతి సభ్యులు దగ్గుమల్లి శామ్యూల్, ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కె కాశిదాసు పాల్గొన్నారు.

8న హెచ్‌పివి వ్యాక్సినేషన్ శిబిరం

ప్రజాశక్తి - రేపల్లె

మాట్లాడుతున్న డాక్టర్ వీరరాఘవయ్య

పట్టణంలో ఈనెల 8న ఎంసిఏ హాల్లో గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సిన్, 9 నుంచి 16ఏళ్ల ఆడపిల్లలకు ఉచితంగా శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ వసంతం వీర రాఘవయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత ఖరీదైన ఒక్కొక్క డోస్ రూ.4 వేల ఖరీదైనవే అన్నారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ విశిష్ట కృషితో ఇంటర్నేషనల్ రోటరీ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెయ్యి డోసులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఏడాదికి 6.20లక్షల మంది మహిళలు క్యాన్సర్ బారిన పడుతున్నారని అన్నారు. 3.48లక్షల మంది మరణిస్తున్నారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సర్వైకల్ క్యాన్సర్ స్త్రీలకు నాలుగవ స్థానంలో ఉంది. మనదేశంలో బాలికలకు 9 నుంచి 16 ఏళ్లకు ఈ వ్యాక్సిన్ రెండు డోస్ 6 నెలల తేడాతో వేస్తే సర్వైకల్ క్యాన్సర్ రాదని అన్నారు. అత్యంత ఖరీదైన వ్యాక్సిని రేపల్లె ప్రాంతం ప్రజలకు అందజేస్తున్న రోటరీ క్లబ్, రెడ్ క్రాస్ ప్రతినిధులను మంత్రి అభినందించారు. 2వ డోసు ఆరు నెలల తర్వాత ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐఎంఎ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎన్‌బి రాజేంద్రప్రసాద్, ఎంసిఏ అధ్యక్ష, కార్యదర్శులు కోగంటి రత్నాకర్, పర్చూరు శ్రీనివాసరావు, డాక్టర్ ముమ్మలనేని రమేష్, డాక్టర్ సుబ్బారావు ,డాక్టర్ రామకృష్ణ, కరిముల్లా పాల్గొన్నారు.

బీసీ నేత శంకరరావుకు సత్కారం

ప్రజాశక్తి - నిజాంపట్నం

శంకరరావును సత్కరిస్తున్న దృశ్యం

మండలంలోని బొర్రావారిపాలెంలో ఏపి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీసీ బంధు కేసన శంకరరావును గ్రామస్తులు గురువారం ఘనంగా సన్మానించారు. 2026 నూతన సంవత్సరం సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. గజ మాలలు, శాలువాలు, బొకేలు అందజేస్తూ ఆయనను ఆత్మీయంగా సత్కరించారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఆయన సాగించిన ఉద్యమాలు చిరస్థాయిగా నిలిచాయని పలువురు నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ ఉద్యమాల ఫలితంగానే కేంద్రం జనగణనతో పాటు కులగణనకు సిద్ధమవుతోందని అన్నారు. బీసీలకు ఇచ్చిన ఎన్నికల హామీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిసిలు ఐక్యమైతేనే రాజ్యాధికారం సాధ్యమని అన్నారు. స్థానిక సంస్థల నుండి జాతీయ స్థాయి వరకు బిసిలకు ప్రాధాన్యత పెరగాలని కోరారు. కుల గణన ఆధారంగా చట్టసభలు, విద్య, ఉద్యోగ అవకాశాల్లో అవకాశాలు ఇవ్వాలని కోరారు. సమగ్ర కులగణన చేపట్టాలని, జనాభా దామాషా మేరకు చట్టసభలు, స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కేసన నాగముత్యాలమ్మ, ఎంపీటీసీ బొర్రా గుడారంకమ్మ, సురేంద్ర, రామకృష్ణ, కాగితాల సుబ్బారావు, జుజ్జువరపు, సురేష్, చింతల ప్రసాద్, అనగాని హరికృష్ణ పాల్గొన్నారు.

బాలింతలకు బ్రెడ్‌లు పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

బ్రెడ్లు పంపిణీ చేస్తున్న తాళ్ల రాంబాబు దంపతులు

నూతన సంవత్సరం సందర్భంగా వైసిపి ఇంచార్జీ కరణం వెంకటేష్ బాబు ఆశీస్సులతో మాజీ ఎమ్మెల్యే కరణం బలరాం కృష్ణ మూర్తి మార్గ దర్శకత్వంలో వైసిపి మేధావుల సంఘం అధ్యక్షుడు తేళ్ల రాం బాబు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో బాలింతలకు బ్రెడ్‌లను పంపిణీ చేశారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు గ్రైండర్లు పంపిణీ చేస్తున్న సతీష్ ప్రభాకర్

మహిళలకు కుట్టు మిషన్లు, గ్రైండర్లు పంపిణీ

ప్రజాశక్తి - బాపట్ల

ప్రతి మహిళా స్వశక్తితో ఆర్థిక సమృద్ధిని సాధించాలని మాజీ శాసన మండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని అన్నం సతీష్ ప్రభాకరరావు కాపు కళ్యాణ మండపంలో ఒంటరి మహిళలకు కుట్టుమిషన్లు, గ్రైండర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ విధమైన ఆసరాలేని ఒంటరి మహిళలకు జీవనోపాధికి కాపు సేవా సంఘం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో కాపు సేవా సంఘం అధ్యక్షులు ఇక్కుర్తి, కాపు సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నూతన సంవత్సర వేడుకల్లో గాదె మధుసూదన్ రెడ్డి

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని పావులూరులో వైసిపి ఇన్‌ఛార్జి గాదె మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన నివాసం వద్ద నిర్వహించిన వేడుకల్లో వైసిపి సీనియర్ నాయకులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. స్థానిక నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుజ్ఞానమ్మ దంపతులు, వైసిపి యద్దనపూడి అధ్యక్షులు రావూరి వేణుబాబు, జంపాని వీరయ్య, చిన్నగంజాం మండలం సంతరావు మాజీ సర్పంచ్ కొల్లా సుబ్బారావు చౌదరి పాల్గొన్నారు.

చుండూరు : మండలంలో నూతన సంవత్సర వేడుకలు అన్ని గ్రామాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మండల ఆలయాల్లో నూతన సంవత్సరం విందులు ఏర్పాటు చేశారు.

అద్దంకి : ఎంఇఒ కెవి శ్రీనివాసరావు ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 100రోజుల యాక్షన్ ప్లాన్‌తో 10వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. 75 రోజుల కార్యాచరణ ప్రణాళికతో ప్రాథమిక పాఠశాలలో గ్యారంటీడ్ పిలెన్ సాధించి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్,ఎపిటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయ డైరీ, క్యాలెండర్‌లను ఎంఇఒలు డి గంగాధరరావు, కెవి శ్రీనివాసరావు ఆవిష్కరించారు.

అద్దంకిలో నూతన సంవత్సర వేడుకల దృశ్యం

రేపల్లె : మంత్రి అనగాని సత్యప్రసాద్ రేపల్లె పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారని ఆయన సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ కె సాంబశివరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ కొత్త సంవత్సరంలో సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరారు. ఒకరినొకరు గౌరవించుకుంటూ ఆనందంగా గడపాలని కోరారు. కార్యక్రమంలో కృష్ణా పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు, తెలుగుదేశం సీనియర్

మాట్లాడుతున్న అనగాని శివప్రసాద్

క్యాలెండర్, డైరీ ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ క్యాలెండరు ఆవిష్కరణ

ప్రజాశక్తి - అద్దంకి

యుటిఎఫ్ క్యాలెండర్, డైరీని ఎంఈఓ కె వి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. 10వ తరగతి విద్యార్థుల కోసం 100 రోజుల ప్రణాళిక, ప్రాథమిక విద్యార్థుల కోసం 75 రోజుల ప్రణాళికతో ముందుకు వెళుతున్నదని అన్నారు. యుటిఎఫ్ తరపున ఎంపిడిఒ వరూదుని, మున్సిపల్ కమిషనర్ డి రవీంద్ర, డిటి సురేష్, ఎస్‌టిఒ, ప్రజా వైద్యశాల డాక్టర్ వై హనుమంతరావును కలిసి క్యాలెండర్, డైరీ అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ అధ్యక్షులు బివి రత్నం, ప్రధాన కార్యదర్శి బి పూర్ణచంద్రరావు, గౌరవ అధ్యక్షులు కెఎన్‌జి శ్రీనివాస్, సహాధ్యక్షులు టి ప్రసాద్, కోశాధికారి రాజశేఖర్, అనూష, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జె బాబురావు, బి చంద్రశేఖర్, సోమేపల్లి హనుమంతరావు, కందుల గంగాధర్, ఇట్టా రామారావు, వినుకొండ సుధాకర్, దామా సుబ్బారావు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న టిడిపి ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి

అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - దర్శి

అభిమానుల సమక్షంలో తెలుగుదేశం ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత సాగర్, మాజీ ఎమ్మెల్యే పాపారావు గురువారం నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. స్థానిక టిడిపి కార్యాలయం వద్ద టిడిపి శ్రేణులు, నాయకులు వచ్చి బొకేలతో శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం, సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నిరంతరం శ్రమ పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, మేడగం వెంకటేశ్వరరెడ్డి, కూరపాటి శ్రీను, పిడతల నేమిలయ్య, మోడీ ఆంజనేయులు పాల్గొన్నారు.

హోరాహోరీగా పొట్టేళ్ల పోటీ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని రేణింగవరంలో నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా గొట్టిపాటి యువసేన ఆధ్వర్యంలో గురువారం రాష్ట్రస్థాయి పొట్టేళ్ల పోటీలు నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి 41 పొట్టేళు పోటీల్లో పాల్గొన్నాయి. హోరాహోరీగా అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన పోటీలో కాకుమాను బాలకృష్ణకు చెందిన పొట్టేలు ప్రథమ బహుమతి గెలుచుకోగా, మేదరమెట్ల రవి పొటేలు ద్వితీయ, కొనిదేన మణి పొట్టేలు తృతీయ, రేణింగవరం గంగమ్మ తల్లి నాలుగో బహుమతి గెలుపొందాయి. విజేతలకు టిడిపి రేణంగివరం నాయకులు బోరెడ్డి ఓబులురెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఓబులురెడ్డి మాట్లాడుతూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో గొట్టిపాటి యువసేన ఆధ్వర్యంలో గత ఏడాది నుండి పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. పోటీలకు మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పోటీలు ఎక్కువగా జరిగేవని అన్నారు. ప్రస్తుతం కనుమరుగవుతున్న క్రీడను బ్రతికించుకునేందుకు, ప్రజల్లో పోటీ తత్వాన్ని నిలిపేందుకు క్రీడ ఎంతో ఉపయోగమని అన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పొట్టేళ్ల యజమానులు, ప్రజలు పాల్గొన్నారు.

పోటీలో తలపడుతున్న పొట్టేళు

ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం

ప్రజాశక్తి - బాపట్ల

ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. పట్టణంలో వివేకానంద కాలనీలోని ఆయన మాట్లాడారు. పర్యావరణాన్ని పరిరక్షించు కోలేకపోతే భవిష్యత్తు అంధకారంగా మారుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు పూర్తి స్థాయిలో నిషేధించి గుడ్డ సంచులు వాడాలని అన్నారు. వీటితోపాటు భూమిలో కలిసిపోయే జ్యూట్, జనపనార, గోగునారతో తయారు చేసిన సంచులు వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. కెపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుడ్డ సంచిపై ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ చిత్రాన్ని ముద్రించి ఆ సంచిలో మిఠాయిలు పెట్టి అందజేశారు.

గుడ్డ సంచులు ప్రదర్శిస్తున్న ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్

నీటిపారుదల లేక రైతుల అవస్థలు

ప్రజాశక్తి - చుండూరు

స్థానిక అంబేద్కర్ నగర్ మధ్య గుండా ప్రవహించు వారాల కాలువ పూర్తిగా చెత్త, వ్యర్థాలతో నిండిపోయింది. నీరు ప్రవహించకుండా నిలిచి పోయింది. కాలవ ద్వార గతంలో 300 ఎకరాలు సాగు చేసేవాళ్లు. ఇప్పుడు రైతులు ఎన్నిసార్లు విన్నవించుకున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కాలువలో నీళ్లు వెళ్లక వర్షాలకు వచ్చే నీళ్లు నిలిచి పంటలు నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే కాలువలోని వ్యర్థాలను తొలగించి కాలువను వినియోగంలోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు. ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు వాపోతున్నారు. ఈ కాలువ పక్కన నివసిస్తున్న నివాసితులు దుర్వాసన తో ఇబ్బంది పడుతున్నామని, దోమలు ఎక్కువగా వస్తున్నాయని అంటున్నారు. ఇటీవల అంటు వ్యాధులు వస్తున్నాయని, రోగాల బారిన పడతామని అన్నారు. అధికారులు స్పందించి ఈ కాలువ పనులు చేయాలని రైతులు కోరుతున్నారు.

చెత్తతో నిండిన వారాల కాలువ



మాట్లాడుతున్న ఎం గోవిందరావు

క్రీస్తు బోధనలు అనుసరణీయం

ప్రజాశక్తి - బల్లికురవ

మండలంలోని గుంటుపల్లి ఎస్సీ కాలనీలోని క్రైస్తవ దేవాలయంలో గురువారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బల్లికురవవ క్లస్టర్ ఇంచార్జి మళ్లీనీడి గోవిందరావు, అద్దంకి డిస్ట్రిబ్యూటరీ వైస్ చైర్మన్ కోయి పేరయ్య, ఎంపీటీసీ శ్రావణి పున్నారావు హాజరై మాట్లాడారు. క్రీస్తు బోధనలు మానవాళి సంతోషమయ జీవనానికి అనుసరణీయమని అన్నారు. స్థానిక ఎస్సీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో కాలనీవాసులు ఎదుర్కొనే సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.

కేక్ కటింగ్ చేస్తున్న చిన్నారులు

నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి - చీరాల

నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిలు, దేవాలయాలు, ప్రార్థనా కేంద్రాల్లో భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. చర్చిలనున విద్యుత్ కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా నిలచాయి. స్మార్ణ ప్రార్థన మందిరంలో వాక్యోపదేశం చేసి చిన్నారులతో కేక్ కటింగ్ చేశారు.

పర్చూరు : ప్రజలు నూతన సంవత్సర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. 2026కు స్వాగతం పలుకుతూ స్థానిక బొమ్మల సెంటర్లో భారీ ఎత్తున బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. స్వీట్ షాపుల్లో స్వీట్లు కొనుగోలు చేశారు. కేకులు కట్ చేసి స్వాగతం పలికారు. కేరింతల కొడుతూ విష్ యు హ్యాపీ న్యూ ఇయర్ అంటూ కేకలు వేసుకున్నారు. ఉప్పుటూరు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, పర్చూరు భీమేశ్వర స్వామి ఆలయం, శ్రీ వేణుగోపాల స్వామి, షిరిడి సాయిబాబా ఆలయాల్లో భక్తులు స్వామి వార్లను దర్శించుకున్నారు. స్థానిక లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థన చేశారు. నూతన సంవత్సర వేడుకలు ఆనందంగా ఉల్లాసంగా జరుపుకున్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - వేమూరు

తెనాలి, వేమూరు రైల్వే స్టేషన్ల మధ్య గుర్తు తెలియని 40–45ఏళ్ల వయస్సు గల వ్యక్తి తెనాలి నుండి రేపల్లె వెళ్ళు పాసింజర్ రైలు క్రింద పడి డిసెంబర్ 30న అర్ధరాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రేపల్లె అవుట్ పోస్ట్ హెడ్ కానిస్టేబుల్ వేణు మంగాధరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు 99485 17274 నెంబర్‌కు తెలియజేయాలని కోరారు.

పోటీలు ప్రారంభిస్తున్న మధుసూదనరెడ్డి

స్లో సైక్లింగ్ పోటీలు

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని నాగండ్లలో స్లో బైక్ రేసింగ్, రన్నింగ్ రేస ఆటలను వైసిపి ఇన్‌ఛార్జి గాదె మధుసూదనరెడ్డి గురువారం ప్రారంభించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు.

ఐద్వా క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ ఉదయిని

ఐద్వా క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ప్రకాశం జిల్లా కమిటీ ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను బెతూన్ నర్సింగ్ హొమ్ వైద్యులు డాక్టర్ ఎన్.ఉదయిని, డాక్టర్ టి.స్వాతి, డాక్టర్ కృష్ణకుమారి గురువారం ఆవిష్కరించారు. మహిళల ఆరోగ్యం, హక్కులు, సమానత్వం వంటి అంశాలను సమాజం ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా ఈ క్యాలెండర్ రూపొందించామని వక్తలు తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, జిల్లా నాయకులు యస్.కె. నాగూర్ బి, భావన, రాజ్యలక్ష్మి, జి. ఆదిలక్ష్మి, నెరుసుల మాలతి, కె. రాజేశ్వరి, బి.గోవిందమ్మ, కె.బుజ్జి పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి-దర్శి

విద్యుత్ శాఖ దర్శి డివిజన్ పరిధిలో జూనియర్ లైన్‌మెన్ గ్రేడ్-2గా విధులు నిర్వహిస్తున్న వారిని జూనియర్ లైన్‌మెన్‌లుగా కన్వర్షన్ చేస్తూ వారికి నియామక పత్రాలను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.శ్రీనివాసులు, యూనియన్ నాయకులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు సమక్షంలో దర్శి పట్టణంలోని పొదిలి రోడ్డులోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారికి విధి నిర్వహణలో పాటించవలసిన అంశాలపై తగు సూచనలు ఇచ్చారు.

కనిగిరిని కనక పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి కనక పట్టణంగా మార్చడమే తమ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్పష్టం చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణానికి సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న భైరవ వనంలో నిర్వహించిన వేడుకలు తిరునాళ్లను తలపించాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్ర కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

భైరవవనం ప్రాంగణంలో చిన్నారుల కోసం ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన ట్రాంపోలీన్ ప్రధాన ఆకర్షణగా నిలవగా, జబర్దస్త్ బందం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను అలరించాయి. మహిళల కోసం గేమ్స్ జోన్, చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్క్‌లో పిల్లలు ఉల్లాసంగా గడిపారు. 'బొకేలు వద్దు.. ఆరోగ్యమే ముద్దు' అనే నినాదంతో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఇచ్చిన పిలుపుకు స్పందించిన ప్రజలు, అధికారులు, కూటమి శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేస్తూ అక్కడ ఏర్పాటు చేసిన హుండీలో తమ వంతు విరాళాలు అందజేశారు. ఈ వేడుకల్లో డీసీఎంఎస్ అధ్యక్షుడు శ్యామల కాశిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ యారవ రమాదేవి శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, కనిగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండ కృష్ణారెడ్డి, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు అచ్చాల రవి, పిఎసిఎస్ చైర్మన్ అద్దంకి రంగబాబు, టిడిపి నాయకులు తమ్మినేని వెంకటరెడ్డి, తమ్మినేని సురేంద్ర రెడ్డి, బజాజ్ ఓబుల్ రెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, గంజికుంట శ్రీనివాసులు, గుడిపాటి ఖాదర్ ,షేక్ అహ్మద్, ముచ్చుమారి చెంచిరెడ్డి, యక్కంటి మాల కొండారెడ్డి,మాజీ కౌన్సిలర్ బుల్ల బాలబాబు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే ఉగ్ర, ఆయన కుటుంబసభ్యులను సత్కరిస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

ఎమ్మెల్యే ఉగ్రకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు తరలివచ్చిన అభిమానులు, ప్రజలు

సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి

- సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరాలను చేధించాం..
- ఎస్పీ బి.ఉమామహేశ్వర్

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎస్పీ బి.ఉమామహేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పోలీసు అధికారులు, సిబ్బంది మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కేక్ కట్ చేసి.. జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లాలో నేరాలను తగ్గించడంలో, శాంతి భద్రతలను పరిరక్షించడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం ఎంతో సమర్ధవంతంగా పనిచేసిందన్నారు. మొంథా తుఫాను సమయంలో తుఫాను అనంతర పరిస్థితుల్లో పోలీస్ శాఖ స్పందించిన తీరు ప్రశంసనీయమన్నారు. పోలీస్ శాఖ వేగంగా స్పందించడం వలన సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తుఫాను సమయంలో జిల్లాలో ఎక్కడా కూడా ప్రాణనష్టం జరగకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం సమర్ధవంతంగా విధులు నిర్వహించిందన్నారు. మొంథా తుఫాను సమయంలో భారీ గాలులకు నేలకొరిగిన 383 చెట్లు, 127 విద్యుత్ స్తంభాలు, 36 హొర్డింగులను సమాచారం అందుకున్న 20 నుంచి 30 నిమిషాల లోపే తొలగించి, ప్రజలకు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా పోలీసులు చర్యలు చేపట్టారన్నారు. ఈ వేగవంతమైన చర్యల వల్ల 25 మంది ప్రాణాలను రక్షించగలిగామని తెలిపారు. సైబర్ కేసుల విచారణలో కూడా జిల్లా పోలీస్ యంత్రాంగం ఎంతో సమర్ధవంతంగా పనిచేసిందన్నారు. జిల్లా పోలీస్ శాఖ కషిని గుర్తించి రాష్ట్ర డీజీపీ జిల్లా పోలీస్ శాఖకు ఏబీసీడీ అవార్డును అందజేశారన్నారు. ఇది జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణమన్నారు. 2025 సంవత్సరంలో మొత్తం ఐదు సైబర్ కేసులను జిల్లా పోలీస్ యంత్రాంగం విజయవంతంగా చేధించి సైబర్ నేరాల్లో బాధితులు నష్టపోయిన సొమ్ములో నుంచి రూ.1 కోటి 6 లక్షల నగదును బాధితులకు తిరిగి అందజేశామన్నారు. ఇది అభినందనీయమైన విషయమన్నారు.నూతన సంవత్సరంలో సైబర్ నేరాలపై మరింత ద ష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకొని, సైబర్ నేరాలను వేగంగా చేధించేందుకు సిబ్బంది నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అవగాహన చేసుకోవాలన్నారు.నూతన సంవత్సరం-2026లో జిల్లా పోలీస్ యంత్రాంగం మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించి శాంతిభద్రతలను పరిరక్షించాలన్నారు. బాపట్ల జిల్లా పర్యాటకంగా అభివద్ధి చెందుతున్న జిల్లా కావడంతో చుట్టుపక్క జిల్లాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి యాత్రికులు సూర్యలంక, రామాపురం, వాడరేవు తదితర సముద్రతీర ప్రాంతాలకు విచ్చేస్తుంటారని తెలిపారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలైన సైబర్ నేరాల నియంత్రణ, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాల అరికట్టడం, రోడ్డు ప్రమాదాల తగ్గింపుపై ప్రత్యేక ద ష్టి సారించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లాలో రౌడీలు, పాత నేరస్తులు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకుండా పోలీస్ అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం శాంతిభద్రతలను మరింత మెరుగ్గా పరిరక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు, రేపల్లె డీఎస్పీ ఏ.శ్రీనివాసరావు, చీరాల డీఎస్పీ ఎండి.మోయిన్, సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, ఏఆర్ డీఎస్పీ పి.విజయసారథి, జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

కూలీల ఐక్యతకు ప్రతీక 'వ్య.కా.సం.'

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

వ్యవసాయ కార్మికుల హక్కుల పరిరక్షణలో సంఘాల పాత్ర కీలకమని నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) పీడీ జి.జోసెఫ్‌కుమార్ అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రకాశం జిల్లా కమిటీ ముద్రించిన 2026 నూతన సంవత్సర కేలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు కేజీ మస్తాన్, కె. వెంకటేశ్వర్లు, వి. బాలకోటయ్య పాల్గొన్నారు.

వ్యకాసం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పీడీ

అందరికీ మంచి జరగాలి..

- జిల్లా ప్రజలకు అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..
- కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా ప్రజలందరికీ, అధికారులకు నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, అందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. గురువారం 2026 నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ బంగ్లాలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖా ఆధ్వర్యంలో వేద పండితులు కలెక్టర్ దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను కలిసిన వారందరూ విద్యార్థులకు అవసరమయ్యే విధంగా పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు తదితర సామాగ్రిని జిల్లా కలెక్టర్‌కు అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. 2026 సంబంధించి జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల సంఘం, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం, యుటిఎఫ్, తదితర సంఘాల ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లను, డైరీలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏ ఓ.మల్లిఖార్జున రావ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, సామాన్య ప్రజలు, ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక సంఘాల నాయకులు, స్వచ్ఛంద సేవా సంసల్థ ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

కలెక్టర్‌కు పుస్తకాలు అందజేస్తున్న అధికారులు

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు